keratam.in

www.digital.keratam.in

# కెరటం

డిజిటల్ విప్లవం

గురువారం,08 డిసెంబర్ 2022 పేజీలు : 08




## ఘనంగా టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్)

# ఖమ్మం నగర మహాసభ

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**



తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) ఖమ్మం నగర మహాసభలు టిఎన్జీవో భవనంలో బుధవారం ఉత్సాహంగా జరిగాయి. ఈ సభలకు జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సభలో ప్రధానంగా ఖమ్మం నగర నూతన కార్యవర్గం, ఖమ్మం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం, అదేవిధంగా ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకుంది. ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, జిల్లా నేతల ఆధ్వర్యంలో జరిగిన ఈ సభలో మూడు కమిటీలను ఎంపిక చేయడం జర్నలిస్టులలో నూతన ఉత్సాహాన్ని నింపింది.

### నగర నూతన కార్యవర్గం

నగర నూతన కార్యవర్గంలో అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా బాలబత్తుల రాఘవ, అమరవరపు కోటేశ్వరరావు, కోశాధికారిగా సరస్వతీభట్ల శ్రీధర్ శర్మ, ఉపాధ్యక్షులుగా హరీష్, కృష్ణ, టీఎస్ చక్రవర్తి, పిన్ని సత్యనారాయణ సహాయ కార్యదర్శులుగా మాదినేని శ్రీనివాస్, పాశం వెంకటేశ్వర్లు, నూకల రామచంద్ర మూర్తి, ఉత్కంఠం శ్రీనివాస్, జక్కుల వెంకటరమణ కార్యవర్గ సభ్యులుగా సంతోష్, ఏర్పుల నాగేశ్వరరావు, ఏలేటి వెంకట్ రెడ్డి, మూల జీవన్ రెడ్డి, పానకాలరావు, యాదగిరిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

### ఖమ్మం ప్రెస్ క్లబ్ నూతన కమిటీ

ఖమ్మం ప్రెస్ క్లబ్ నూతన కమిటీలో అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా గుద్దేటి రమేష్ బాబు, షేక్ జానీ పాషా, కోశాధికారిగా కొరకొప్పుల రాంబాబు, ఉపాధ్యక్షులుగా ముత్యాల కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శులుగా బిక్కి గోపి, మందుల వెంకటేశ్వర్లు తదితరులు ఎన్నికయ్యారు.

### ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీ

ఖమ్మం ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీలలో అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా యలమందల జగదీష్, కరీష అశోక్, కోశాధికారిగా మందుల ఉపేందర్, ఉపాధ్యక్షులుగా సాయి కార్తీక్, ఫయాజ్, బోర్డు రాజు సహాయ కార్యదర్శులుగా గోపి, కిరణ్ కార్యవర్గ సభ్యులుగా ఎం.శివకృష్ణ (కెరటం న్యూస్), తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు







# సింగరేణిపై మాట తప్పిన మోడీ

- ◆సింగరేణి పై మాట తప్పిన మోదీ
- ◆లేదంటూనే సింగరేణి ప్రైవేటీకరణా
- ◆సింగరేణి తెలంగాణాకు గుండెకాయ
- ◆బొగ్గు బ్లాకులు లేకుండా సింగరేణి ఎలా నడుస్తది..
- ◆బొగ్గు బ్లాకులు వేలం నిలిపేయాలి
- ◆ఉద్దేశపూర్వకంగానే సింగరేణి నిర్వీర్యం
- ◆మీడియా సమావేశంలో తెరాస లోక్ సభా పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు

న్యూఢిల్లీ, కెరటం న్యూస్



సింగరేణిని ప్రైవేటీకరించబోమని ఆనాడు రామగుండంలో చెప్పిన ప్రధాని నేడు ఉద్దేశపూర్వకంగానే సింగరేణి సంస్థను నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని టీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు కేంద్రంపై మండిపడ్డారు. న్యూఢిల్లీలో ఎంపీ నామ బుధవారం మీడియాతో మాట్లాడారు. ప్రధాని గతంలో చెప్పిన మాటకు భిన్నంగా నేడు వ్యవహరించడం ఏమిటని ప్రశ్నించారు. సింగరేణి బొగ్గు గనుల వేలాన్ని నిలిపేయాలని కోరారు. భవిష్యత్లో సింగరేణికి బొగ్గు గనులు దక్కకుండా చేయడమే కేంద్రం లక్ష్యంగా కనిపిస్తున్నదని అన్నారు. కోల్ బ్లాకులు లేకుండా సింగరేణి ఎలా నడుస్తుందని నామ ప్రశ్నించారు. తెలంగాణకు గుండెకాయ లాంటి సింగరేణిని ప్రైవేటీకరించి, తెగనమ్మాలని చూడడం దారుణమన్నారు. సింగరేణిని ప్రైవేటీకరించవద్దని గతంలో సీఎం కేసీఆర్ ప్రధానికి పలుమార్లు లేఖలు రాశారని, ప్రధాని కూడా రామగుండం వచ్చిన సందర్భంలో సింగరేణిని (ప్రైవేటీకరించబోమని అప్పుడు చెప్పి, ఇప్పుడు దారుణంగా వంచించారని అన్నారు. ఈరోజు తాము పార్లమెంట్లో అడిగిన ప్రశ్నలకు సింగరేణి నాలుగు బ్లాకులను (ప్రైవేటీకరిస్తున్నామని సమాధానం ఇచ్చారని, ఇది అన్యాయమన్నారు. దేశ వ్యాప్తంగా 38 బ్లాకులను అమ్ముతున్నట్లు కేంద్రం చెబుతుందని అన్నారు. తెలంగాణ అంటే కేంద్రానికి చిన్న చూపు అన్నారు. ఒక వైపు రాష్ట్రానికి రావాల్సిన నిధులు ఇవ్వకుండా అడ్డుకుంటూ మరో వైపు మైన్స్ కూడా లేకుండా అమ్మకానికి పెట్టారని దుయ్యబట్టారు. సింగరేణి ఒక్కటే కాదు దేశ వ్యాప్తంగా అనేక ప్రభుత్వ సంస్థలను కేంద్రం అమ్మకానికి పెట్టిందన్నారు. సింగరేణిని తెలంగాణాకే వదిలేయాలని డిమాండ్ చేశారు. సింగరేణికి సంబంధించి కేంద్రం వాటా 49 శాతమేనని, దానిని కూడా తెలంగాణానే తీసుకుంటుందని నామ అన్నారు. సీఎం చేసిన విజ్ఞప్తులను పరిగణలోకి తీసుకోకుండా సింగరేణి బ్లాకులను ప్రైవేటీకరించడం కరెక్ట్ కాదన్నారు. వేలాది మందికి జీవోనోపాధి కల్పిస్తున్న సింగరేణిని కార్పొరేట్ సంస్థలకు అప్పగించడం వెనుక అనుమానాలున్నాయని అన్నారు. సింగరేణి నుంచి దాదాపు రెండు వేలకు పైగా పరిశ్రమలకు బొగ్గు సరఫరా జరుగుతున్నదని, వేలాది మంది కార్మికులు సింగరేణిపై ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆధారపడి జీవిస్తున్నారని, తెలంగాణ సమాజమంతా ఐక్యంగా కేంద్రం వైఖరిని ఎండగడుతుందని అన్నారు. తెలంగాణకు అడుగడుగునా అన్యాయం చేస్తూ కక్షపూరితంగా వ్యవహరిస్తున్న కేంద్రాన్ని తెలంగాణ సమాజం సహించదన్నారు. తెలంగాణ వ్యతిరేక విధానాలపై పార్లమెంట్లో కేంద్రాన్ని నిలదీసి, దేశమంతటికి తెలియజేస్తామని అన్నారు. రాష్ట్రాన్ని ప్రోత్సహించకపోగా అంతులేని వివక్షత చూపిస్తూ రాష్ట్ర ప్రగతిని అడ్డుకుంటోందని నామ పేర్కొన్నారు. రాష్ట్రానికి చేసిన అన్యాయాలు, నిధుల నిలిపివేత, విభజన హామిల అమలులో వైఫల్యం, దివాలాకోరు రాజకీయాలు తదితర అంశాలపై పార్లమెంట్లో గర్జిస్తామని నామ స్పష్టం చేశారు.

### నాగపూర్ అమరావతి గ్రీన్ ఫీల్డ్ హైవే

## ఎలైనెమెంట్ రద్దు చేయాలి



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

నాగపూర్ అమరావతి గ్రీన్ ఫీల్డ్ హైవే అల్కెన్మెంట్ రద్దు చేయాలని నిర్వాసితులు ఖమ్మం ఆర్డీవో కార్యాలయం ఎదుట బుధవారం పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి ఆర్డిఓ రవీంద్రనాథ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాసితుల సంఘం అధ్యక్షులు తక్కెళ్ళపాడు భద్రయ్య అధ్యక్షుతన జరిగిన సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇప్పటికే నిర్మాణంలో ఉన్న కొరివి కోదాడ జాతీయ రహదారి అమరావతి జాతీయ రహదారికి అనుసంధానం చేయడం ద్వారా వేల కోట్ల రూపాయలు ప్రభుత్వ ఖజానా ఖర్చు కాకుండా మిగులుతుందని రైతులను ఇళ్ల స్థలాల యజమానులను సమాధి చేస్తూ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే రహదారి ఎందుకు నిర్మాణం చేస్తున్నారో కేంద్ర ప్రభుత్వం సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత రెండు సంవత్సరాల నుంచి రైతులు, రైతు సంఘాలు ఖమ్మం జిల్లాలో చేసిన ఆందోళనల ఫలితంగా జిల్లా అధికారులు స్పందించి నాగపూర్ అమరావతి గ్రీన్ ఫీల్డ్ అల్కెన్మెంట్ మార్చాలని నేషనల్ హైవే అథారిటీకి కేంద్ర ప్రభుత్వానికి రాతపూర్వకంగా తెలియజేసినా కనీసం జిల్లా కలెక్టర్ నివేదికను పరిశీలించకుండా వాస్తవ పరిస్థితులపై సమగ్ర విచారణ చేపట్టకుండా నేషనల్ హైవే అథారిటీ మరోసారి నోటిఫికేషన్ ఇచ్చి భూములను, కోట్ల విలువ చేసే ఇళ్ల స్థలాలను బలవంతంగా సేకరించేందుకు ప్రయత్నం చేయటం దుర్మార్గపు చర్యని అన్నారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ ఖమ్మం నగర అభివృద్ధికి ఆటంకమైన హైవే ఎక్స్‌ప్రెస్ జాతీయ రహదారి తక్షణమే రద్దు చేయాలని, ఖమ్మం నగరాన్ని రెండు ముక్కలుగా చీల్చే, అభివృద్ధికి ఆటంకం అవుతూ ప్రజల ప్రాణాలను హరించే ఎక్స్‌ప్రెస్ హైవే రద్దు చేయాలని, రైతులు ప్రజల యొక్క అభిప్రాయాన్ని కేంద్ర ప్రభుత్వం గౌరవించాలని, బలవంతపు భూసేకరణ నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ నాయకులు తాతా భాస్కరరావు, బండి రమేష్, ఎస్ కే మీరా సాహెబ్, ప్రతాపనేని వెంకటేశ్వరరావు, చెరుకుమల్లి కుటుంబరావు, వాసిరెడ్డి వరప్రసాద్, వేములపల్లి సుధీర్, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్, నాగళ్ళ శ్రీధర్, పెంట్యాల వెంకటేశ్వరరావు, వెంకటయ్య, తొండల సత్యనారాయణ, మందడపు రవీందర్, రాంబాబు, రాము, జగదీష్, ఉమా మహేశ్వరరావు, ప్రతాపనేని శ్రీధర్, నల్లమోతు శ్రీను, వందలాది మంది రైతులు పాల్గొన్నారు.

### ౖకొండబాల సతీమణికి

## పొంగులేటి నివాళి



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి వైరా మండలంలో బుధవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా మండలంలోని కొండకొడిమలో జరిగిన రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్ కొండబాల కోటేశ్వరరావు సతీమణి రాజేశ్వరమ్మ అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఆమె భౌతికాయానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఆమె మృతి కొండబాల కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. కుటుంబసభ్యులకు మనోధైర్యం కల్పించాలని దేవుణ్ణి వేడుకున్నారు. అంత్యక్రియల్లో పొంగులేటితో పాటు రాష్ట్ర మార్క్ఫెడ్ వైస్ ఛైర్మన్ బొర్రా రాజశేఖర్, కొత్తగూడెం జిల్లా పరిషత్ ఛైర్మన్ కోరం కనకయ్య, డీసీసీబీ మాజీ ఛైర్మన్ మువ్వా విజయబాబు, వైరా మున్సిపల్ ఛైర్మన్ సూతగాని జైపాల్, ఎంపీపీ గోసు మధు, ఖమ్మం కార్పొరేటర్ మలీదు జగన్, బొమ్మెర రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.




# టియుడబ్ల్యూజే(టీజేఎఫ్) నగర

# మహాసభ సక్సెస్

ఖమ్మం బ్యూరో కెరటం న్యూస్

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) ఖమ్మం నగర మహాసభలు టిఎన్జీవో భవనంలో బుధవారం ఉత్సాహంగా జరిగాయి. ఈ సభలకు జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సభలో ప్రధానంగా ఖమ్మం నగర నూతన కార్యవర్గం, ఖమ్మం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం, అదేవిధంగా ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకుంది. ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, జిల్లా నేతల ఆధ్వర్యంలో జరిగిన ఈ సభలో మూడు కమిటీలను ఎంపిక చేయడం జర్నలిస్టులలో నూతన ఉత్సాహాన్ని నింపింది.

## నగర నూతన కార్యవర్గం

నగర నూతన కార్యవర్గంలో అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా బాలబత్తుల రాఘవ, అమరవరపు కోటేశ్వరరావు, కోశాధికారిగా సరస్వతీభట్ల శ్రీధర్ శర్మ, ఉపాధ్యక్షులుగా హరీష్, కృష్ణ, టీఎస్ చక్రవర్తి, పిన్ని సత్యనారాయణ సహాయ కార్యదర్శులుగా మాదినేని శ్రీనివాస్, పాశం వెంకటేశ్వర్లు, నూకల రామచంద్ర మూర్తి, ఉత్కంఠం శ్రీనివాస్, జక్కుల వెంకటరమణ కార్యవర్గ సభ్యులుగా సంతోష్, ఏర్పుల నాగేశ్వరరావు, ఏలేటి వెంకట్ రెడ్డి, మూల జీవన్ రెడ్డి, పానకాలరావు, యాదగిరిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఖమ్మం ప్రెస్ క్లబ్ నూతన కమిటీ

ఖమ్మం ప్రెస్ క్లబ్ నూతన కమిటీలో అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా గుద్దేటి రమేష్ బాబు, షేక్ జానీ పాషా, కోశాధికారిగా కొరకొప్పుల రాంబాబు, ఉపాధ్యక్షులుగా ముత్యాల కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శులుగా బిక్కి గోపి, మందుల వెంకటేశ్వర్లు తదితరులు ఎన్నికయ్యారు.

## ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీ

ఖమ్మం ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీలలో అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా యలమందల జగదీష్, కరీష అశోక్, కోశాధికారిగా మందుల ఉపేందర్, ఉపాధ్యక్షులుగా సాయి కార్తీక్, ఫయాజ్, బోర్డు రాజు సహాయ కార్యదర్శులుగా గోపి, కిరణ్ కార్యవర్గ సభ్యులుగా ఎం.శివకృష్ణ (కెరటం న్యూస్), తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.




## అండగా ఉంటా..ఎమ్మెల్సీ తాతా మధు

ఖమ్మం నగరంలోని టిఎన్జీవో ఫంక్షన్ హాల్ నందు టీయూడబ్ల్యూజే తెలంగాణ యూనియన్ వర్కర్స్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఖమ్మం నగర మహాసభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ, టీఆర్ఎస్ ఖమ్మం జిల్లా టిఆర్ఎస్ పార్టీ తాతా మధుసూదన్ జిల్లా జర్నలిస్ట్‌లకు తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన విధంగా త్వరలోనే జర్నలిస్ట్ సోదరులందరికీ ఇళ్ల జాగాలు అందుతాయని తెలిపారు. తెలంగాణ సాధనలో జర్నలిస్ట్‌లు కీలక భూమిక పోషించారని తెలిపారు. యావత్ దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి సారథ్యంలో తెలంగాణ ప్రభుత్వం సాధిస్తున్న విజయాలను, తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కలిగే విధంగా కృషి చేయాలని కోరారు. ప్రజలకు ప్రభుత్వనికి మధ్య వారధిగా పని చేస్తున్నా జర్నలిస్టులను వారు ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, టిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గుండాల కృష్ణ మరియు టీఎన్జీవోస్ సెక్రటరీ సాగర్, నందగిరి శ్రీను తదితరులు ప్రసంగించి, జర్నలిస్టుల సమస్యలపై మాట్లాడారు.

## మంత్రి అజయ్ అండగా ఉన్నారు..బచ్చు

ఖమ్మం నగరంలోని టీఎన్జీఓస్ ఫంక్షన్ హాల్ నందు టీయూడబ్ల్యూజే తెలంగాణ యూనియన్ వర్కర్స్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఖమ్మం నగర మహాసభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన టిఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ తాతా మధు, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఖమ్మం సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,టిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్.జె.సి కృష్ణ జ్యోతి ప్రజ్వలన నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ మాట్లాడుతూ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ జర్నలిస్టుల పక్షపాతి అని, జర్నలిస్ట్ ల కుటుంబాలకు హెల్త్ కార్డులు ఇప్పించడంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు ముందున్నారు అని గుర్తుచేశారు. త్వరలో జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ పై సీఎం కేసీఆర్‌తో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌తో చర్చించి మీ ఋణం తీర్చుకుంటారు అని స్పష్టం చేశారు. ప్రజలకు ప్రభుత్వనికి మంచి వారధిగా పని చేస్తున్నారు అని జర్నలిస్టులను అభినందించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ సెక్రటరీ సాగర్,నందగిరి శ్రీను, తెలంగాణ యూనియన్ వర్కర్స్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సమస్యలపై వివిధ పత్రికలు, చానళ్ల ప్రతినిధులు మహాసభలో చర్చించారు.











# సిఆర్‌టి ల సమస్యలపై డిప్యూటీని కలసిన..బి కిషోర్ సింగ్



**భద్రాచలం, కెరటం న్యూస్**

గత నాలుగు సంవత్సరాల క్రితం గిరిజన సంక్షేమ శాఖలో పనిచేయుచున్న సిఆర్టి లను ఐటిడిఏ అధికారులు తొలగించడం జరిగింది. అయితే టీఎస్ యుటిఎఫ్ గా నాలుగు సంవత్సరాలుగా అనేక పోరాటాలు ప్రాతినిధ్యాలు చేయడం మూలంగా ఆగస్టు నెలలో ఎమ్మెల్సీ నర్సిరెడ్డికి సిఆర్‌టిల సంఘం రాతపూర్వకంగా ఉద్యోగాలు ఇప్పించాలని కోరినారు. వారి అభ్యర్థన మేరకు నర్సిరెడ్డి గిరిజన సంక్షేమ శాఖ కమిషన్‌కి స్వయంగా లేఖ రాయడం జరిగింది. స్పందించిన కమిషనర్ ఐటీడీఏ అధికారులకు సి ఆర్ టి లను వెంటనే పునర్ నియమించాలని ఐ టి డి ఎ అధికారులకు ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. అందుకే గత నెలలో టీఎస్ యుటిఎఫ్ ప్రాతినిధ్యం మేరకు 11 మందిని పునర్ నియామకము చేయడం జరిగింది. 36 మందిని కూడా పునర్ నియామకము చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ ప్రాతినిధ్యం మేరకు మరియు సెప్టెంబర్ నెలలో పిఓ ని కలిసి స్వయంగా ప్రాతినిధ్యం చేయడం మూలంగా 20 మందికి పోస్టింగ్స్ ఇప్పించాలని కోరినారు. ఇచ్చేదానికి డిప్యూటీ డైరెక్టర్ రమాదేవి అంగీకరించారు. మిగిలిన పండిట్లను కూడా నియామకాలు చేపట్టాలని అభ్యర్థించడం జరిగింది. పది రోజుల్లో వారికి కూడా నియామకాలు చేపడతానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు ఎస్ విజయకుమార్ మండల అధ్యక్షులు శ్రీనివాస్, సిఆర్టి లు బావ్ సింగ్, చరణ్, రవి, రవి మురళి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# తులసయ్య కు నివాళి అర్పించిన మదన్ లాల్

**వైరా, కెరటం న్యూస్**

వైరా మున్సిపాలిటీ పరిధిలో పదో వార్డు గండగలపాడులో పొన్నేకంటి తులసయ్య మరణించిన వార్త తెలుసుకున్న వైరా మాజీ శాసనసభ్యులు బాణోత్ మదన్ లాల్ బుధవారం గండగలపాడు వెళ్లి తులసయ్య భౌతికాయం వద్ద పూలమాలేసి నివాళులర్పించారు. నివాళి అర్పించిన వారిలో దోంతేబోయన చింతయ్య, మాదినేని ప్రసాద్, కొత్త వెంకటేశ్వరరావు, దోంతేబోయన గోపి, సాదం సాయి, వల్లేపు రాము, గొరెంట్ల అప్పారావు, పొన్నేకంటి కొండలరావు, పొన్నేకంటి నాగేశ్వరరావు, పుర్ణకంటి రాముడు తదితరులు ఉన్నారు.



## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో
# సరస్వతి దేవి విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్సీ



**తిరుమలాయపాలెం కెరటం న్యూస్**

తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలోనీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో దొడ్డ గురవయ్య కృషితో ఏర్పాటు చేసిన సరస్వతి దేవి విగ్రహాన్ని ఎమ్మెల్సీ మరియు ఖమ్మం జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ ముఖ్యఅతిథిగా హాజరై విగ్రహవిష్కరణ చేశారు. విగ్రహావిష్కరణ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్సీ హెూదాలో మొదటిసారిగా తమ జూనియర్ కాలేజీకి విచ్చేసిన ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ కి విద్యార్థినీ విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు ప్రసంగించారు. పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సరస్వతి దేవి విగ్రహాన్ని ఏర్పాటు చేయించిన దొడ్డ గురువయ్యా ని మొదటిగా వారు అభినందనలు తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సారిధ్యంలో తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలకు మరియు కళాశాలలకు మహర్దశ పట్టిందని తెలిపారు. విద్యార్థుల చదువుకు పెద్దపీట వేస్తున్న తెలంగాణ ప్రభుత్వం పాఠశాలలలో ఆంగ్ల బోధనలను ప్రారంభించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతో ప్రభుత్వం అందిస్తున్న ఆవకాశాన్ని విద్యార్థినీ విద్యార్థులు సద్వినియోగం చేసుకొని విద్యా బోధనలతో వారి భవిష్యత్తును తీర్చి దిద్దుకోవాలని తెలిపారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రావు మరియు విద్యార్థుల విజ్ఞప్తి మేరకు కళాశాలలో డిజిటల్ ల్యాబ్ ను ఏర్పాటు చేసేందుకు 10 నూతన కంప్యూటర్లను ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. మరియు కళాశాలకు అవసరమైన నూతన భవన నిర్మాణానికి సైతం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, విగ్రహ దాత దొడ్డ గురువయ్య, ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, సొసైటీ వైస్ చైర్మన్ చామకూరి రాజ్ కుమార్, ఖమ్మం నగర కార్పొరేటర్ దొడ్డ నగేష్, కళాశాల చైర్మన్ రామయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.



## నర్సరీల పట్ల సర్పంచులు
# ప్రత్యేక శ్రద్ధ వహించాలి.. జెడ్పిసిఈఓ వి అప్పారావు



**నేలకొండపల్లి, కెరటం న్యూస్**

గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా ఏర్పాటు చేస్తున్న నర్సరీల నిర్వహణ పట్ల సర్పంచులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జెడ్పి సీఈవో బి అప్పారావు ఆదేశించారు. మంగళవారం మండలంలోని నేలకొండపల్లి, అనాసాగరం, బోదులబండ గ్రామపంచాయతీలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఉపాధి హామీ పథకంలో భాగంగా ఏర్పాటుచేసిన ప్లాంటేషన్లు, పల్లె ప్రకృతి వనం, నర్సరీలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీ పనులలో భాగంగా బ్యాగు ఫిల్లింగ్ పనులను అన్ని గ్రామపంచాయతీలలో శనివారం నాటికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. బ్యాగులలో మట్టి నాణ్యతను పరిశీలించి తగు సూచనలు చేశారు. నర్సరీలను పంచాయతీ కార్యదర్శి క్షేత్ర సహాయకులు నిత్యం పరిశీలించాలన్నారు. నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేసి నాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే జమలారెడ్డి, గ్రామ పంచాయతీల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు అండగా ఉంటా..ఎమ్మెల్సీ తాతా మధు




**ఖమ్మం, కెరటం న్యూస్**

బుధవారం ఖమ్మం నగరంలోని టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ నందు టీయూడబ్ల్యూజే తెలంగాణ యూనియన్ వర్కర్స్ జర్నలిస్ట్ టీజేఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఖమ్మం నగర మహాసభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ మరియు ఖమ్మం జిల్లా టిఆర్ఎస్ పార్టీ తాతా మధుసూదన్ జిల్లా జర్నలిస్ట్ లకు తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన విధంగా త్వరలోనే జర్నలిస్ట్ సోదరులందరికీ ఇళ్ల జాగాలు అందుతాయని తెలిపారు. తెలంగాణ సాధనలో జర్నలిస్ట్ లు కీలక భూమిక పోషించారని తెలిపారు. యావత్ దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ ప్రభుత్వం సాధిస్తున్న విజయాలను, తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కలిగే విధంగా కృషి చేయాలని కోరారు. ప్రజలకు ప్రభుత్వనికి మధ్య వారధిగా పని చేస్తున్నా జర్నలిస్టులను వారు ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ , టిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఆర్‌జేసీ కృష్ణ మరియు టీఎన్జీవోస్ సెక్రటరీ సాగర్, నందగిరి శ్రీను, టీయూడబ్ల్యూజే తెలంగాణ యూనియన్ వర్కర్స్ జర్నలిస్ట్ టీజేఎఫ్ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టులకు అండగా ఉంటా


## మంత్రి పువ్వాడ అజయ్ కుమార్



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా జర్నలిస్టుల సంక్షేమానికి 100 కోట్లు కేటాయించిందని పేర్కొన్నారు. ఖమ్మం లోని అర్హులైన ప్రతీ జర్నలిస్టుకు ఇంటి జాగ ఇప్పించే బాధ్యత తనదని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్పష్టమైన హామీ ఇచ్చారు. జర్నలిస్టు మరణిస్తే రూ.లక్ష ఇవ్వడంతోపాటు వారి కుటుంబానికి నెలకు మూడువేల పింఛన్, పిల్లల విద్య కోసం ఒక్కొక్కరికి వెయ్యి చొప్పున అదనంగా ఇచ్చే ఏర్పాటును రాష్ట్ర ప్రభుత్వం ద్వారా చేస్తామని చెప్పారు. జర్నలిస్టుల కొరకు గతంలో ఖమ్మం జిల్లాలో కానీ రాష్ట్రంలో కానీ ఎవరు చేసిందేమీ లేదని మంచి చేసిన వారికి జర్నలిస్టులు తోడుగా నిలవాలి అని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కోరారు. "ఊపర్ షేర్వాణీ.. అందర్ పరేషానీ" ఇదీ ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సందర్భాల్లో రాష్ట్రంలోని జర్నలిస్టుల గురించి చెప్పే ముచ్చట అని జర్నలిస్టుల స్థితిగతులు తనకు తెలుసునని చెప్తూ, వారి బతుకులు బాగుపడాలని మనస్ఫూర్తిగా కోరుకున్న వ్యక్తి కేసిఆర్ అని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. రాష్ట్ర సాధన ఉద్యమం మొదలు ప్రత్యేక రాష్ట్రం సాకారమయ్యాక కూడా కేసిఆర్ లో జర్నలిస్టు సమాజంపై ఉన్న మమకారం ఏ మాత్రం తగ్గలేదు అని రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత జర్నలిస్టులకు ఇచ్చిన హామీలన్నింటిని ఒక్కొక్కటిగా అమలు చేసి ఇచ్చిన మాటకు కట్టుబడ్డ వ్యక్తి ఒక్క కేసీఆర్ మాత్రమేనని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు.

# నవ దంపతులను ఆశీర్వదించిన..సుడా చైర్మన్ బచ్చు



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని బైపాస్ రోడ్ సప్తపది ఫంక్షన్ హాల్ నందు పొన్నం లక్ష్మయ్య - నాగమణి కుమారుడి వివాహానికి హాజరై నవ దంపతులను ఆశీర్వదించారు. అనంతరం ఎస్ఆర్ గార్డెన్స్ నందు రామోజీ రమేష్ - వనిత కుమారి కుమార్తె వివాహానికి హాజరై నవ దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు నాగండ్ల కోటేశ్వరరావు, కూరాకుల వల్లరాజు, మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళి ప్రసాద్,మంత్రి పీఏ చిరుమామిళ్ల రవి కిరణ్, నాయకులు కోలెటి రాధా కృష్ణ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.